# Dr V. S. KRISHNA GOVT. DEGREE AND PG COLLEGE (A)
# VISAKHAPATNAM
# DEPARTMENT OF BOTANY

## Activity: Ozone Day

**Group: All BZC Students** **Date: 16-09-2023**










OZONE
INTRODUCTION
An irritating pale blue gas which is explosive and toxic in nature.
It is composed of three atoms of oxygen.
It was first made in laboratory by German scientist C. F. Schonbeinn 1839.
The Ozone layer was discovered by the French physicists Charles Febry and Henry Buission in1913.
It absorbs 97 to 99 percentage of UV rays coming from sun.
WORLD OZONE DAY


1. UV perception & signalling
2. UV-B morphogenesis
Metabolome, CHS
Leaf size & thickness
Photoprotection
Photosynthetic competence
3. Biotic interactions
Plant pathogen survival
Insect feeding deterrence
VOC emissions
Trophic interactions
Leaf phylloplane/microbe interactions
PAR
Nutritional value
Modified WUE


eco VIZAG





# ఓజోన్ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత
# - ఎమ్. సునంద, డైరెక్టర్, సైక్లోన్ వార్నింగ్ సెంటర్

విశాఖపట్నం, సెప్టెంబర్ 16(పవర్‌న్యూస్): ఓజోన్ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని సైక్లోన్ వార్నింగ్ సెంటర్ డైరెక్టర్ ఎమ్.సునంద పేర్కొన్నారు. శనివారం ఉదయం వి.ఎస్.కృష్ణ కాలేజ్ లో కాలుష్య నియంత్రణ మండలి, గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఓలు సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రస్తుతం నెలకొన్న క్లిష్ట పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించాలని కోరారు. శీతోష్ణస్థితి వేడెక్కిపోతున్న పరిస్థితిలో ప్రతి ఒక్కరూ తమ కార్బన్ ఫుట్ ప్రింట్ తగ్గించుకోవడానికి కృషి చెయ్యాలి అని పిలుపునిచ్చారు. క్లోరో ఫ్లోరో కార్బన్ విడుదలలు తగ్గించుకోవాలి అని కోరారు. కార్బన్ విడుదలలు పెరిగి పోవడం వల్ల అనేక విపత్తులు వస్తున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఇంజినీర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సమస్త జీవరాశి మనుగడకు కృషి చెయ్యాలి అని కోరారు. ఓజోన్ పొర పరిరక్షణ మన బాధ్యత అన్నారు. ప్రిన్స్ పాల్ ఐ.విజయబాబు మాట్లాడుతూ తమ విద్యా సంస్థలో పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు నిరంతరం కృషి చేస్తున్నారు అని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జయ, కెమిస్ట్రీ లెక్చరర్ లు. డాక్టర్ ఎం.వి.రమేష్, సి.హెచ్. ఎస్.అనురాధ, గ్రీన్ క్లైమేట్ టీం వ్యవస్థాపక కార్యదర్శి జె.వి.రత్నం తదితరులు మాట్లాడారు.






epaper.eenadu.net

# ఓజోన్ పొరను కాపాడుకుందాం..

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే : ఓజోన్ పొరను కాపాడు కోవాలని, ఇందుకోసం పర్యావరణ పరిరక్షణ, తోటల పెంపకం వంటివి చేపట్టాలని, విరివిగా మొక్కలు నాటాలని నాగార్జున వర్సిటీ పూర్వ వీసీ ఆచార్య బాలమోహన్‌దాస్ అన్నారు. శని వారం ఉదయం ఎంవీపీకాలనీ ఐ.ఐ.ఎ.ఎం. కళాశాలలో అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం పేరిట అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. పర్యావరణవేత్త, న్యాయవాది ఎస్. విమలకుమారి, ఐ.ఐ.ఎ.ఎం. కళాశాల డీన్ డాక్టర్ ఎస్.పి. రవీంద్ర, డైరెక్టర్ జనరల్ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

**ఆరిలోవ, న్యూస్‌టుడే:** తోటగరువు ఉన్నత పాఠశాలలో ఓజోన్‌డే సందర్భంగావిద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం ప్లకార్డులు పట్టు కుని ర్యాలీ చేశారు.

**కృష్ణ డిగ్రీ కళాశాలలో..:** మద్దిలపాలెం, న్యూస్‌టుడే : కృష్ణ డిగ్రీ కళాశాలలో కాలుష్య నియంత్రణ మండలి, గ్రీన్‌క్లైమేట్ బృందం సంయుక్త ఆధ్వర్యంలో ఓజోన్ పరిరక్షణ దినోత్సవం నిర్వహించారు. కాలుష్య నియంత్రణ మండలి ఇంజినీర్ శ్రీని వాస్, సైక్లోన్ వార్నింగ్ డైరెక్టర్ ఎస్.సునంద, కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ ఐ.విజయబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

Date : 17/09/2023 EditionName : ANDHRA PRADESH( VISAKHAPATNAM ) PageNo : 09

ఆంధ్రప్రభ

# ఘనంగా ఓజోన్ పరిరక్షణ దినోత్సవం






సిరిపురం, సెప్టెంబర్ 16(ప్రభన్యూస్): రసాయన శాస్త్రం,వృక్ష క్షేత్రం విభాగం,వృక్ష శాము విభాగం,ఏపీ కాలుష్య నియంత్రణ మండలి,గ్రీన్ క్లైమేట్ ఎన్జీవో ఆధ్వర్యంలో డాక్టర్ వివిఎస్ కృష్ణాప్రభుత్వ డిగ్రీ కాలేజిలో అంతర్జాతీయ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం వేడుకలు శనివారం కాలేజి ప్రాంగణంలో నిర్వహిచారు.కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ విజయబాబు అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో తుపాన్ హెచ్చరిక కేంద్రం సంచాలకులు ఎం.సునంద, పర్యావరణశాఖ ఇంజనీర్ ఎం.పీ. శ్రీనివాసరావు, గ్రీన్ క్లైమేట్ టిం ఎన్జీవో ప్రతినిధి జె.వి. రత్నంలు పాల్గొని ఓజోన్ పొరపై వివరించారు, కాలేజి విద్యార్థులకు క్విజ్,వక్తృత్వం, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అంద జేశారు. అద్యాపకులు పి. జయ, ఏ వి రమేష్, బి. చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో..

సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ పర్యావరణ శాస్త్రవిభాగం ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ ఓజోన్ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ వి.ఎస్.కృష్ణ ఓజోన్ పొర నాశనం అయితే అతినీలలోహిత కిరణాలు భూమిని తాకి జీవరాశుల ఉనికిని నష్టపరుస్తాయన్నారు. .ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.వేదవతి మాట్లాడుతూ శీతల యంత్రాల కారణంగా ఓజోన్ పొర దెబ్బతిని మానవ మనుగడ ప్రమాదంలో పడుతోందన్నారు. ఈ సందర్భంగా నగరంలోని వివిధ పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.

### పర్యావరణాన్ని రక్షించాలి

విశాఖఎడ్యుకేషన్: పర్యావరణాన్ని రక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పర్యావరణ వేత్త న్యాయవాది ఎస్ విమలా కుమారి అన్నారు. శనివారం ఇంటిగ్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్ డ్ మేనేజ్‌మెంట్ ఐఐఎఎం బి స్కూల్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఓజోన్ డే ను నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె పాల్గొని ర్యాలీని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక కార్యక్రమాలపై అవగాహన ఉండాలన్నారు. పర్యావరణానికి మొక్కలు పెంపకం, తోపాటు పరిసరాలు పరిశుభ్రతకు ప్రధానంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య వి. బాలమోహన్ దాస్, ఆచార్య సతీష్ సి ఐలవాడి, డీన్ సెక్రటరీ డాక్టర్ ఎస్ వి రవీంధ్ర తదితరులు పాల్గొన్నారు.

17/09/2023 | Visakhapatnam | Page : 3
Source : https://epaper.prabhanews.com/

సాక్షి

# ఓజోన్ పొరను కాపాడుకోవాలి

ఆరిలోవ: ఆరిలోవ ప్రాంతం తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఓజోన్ పొరపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచ ఓజోన్ దినోత్సవం సందర్భంగా ఇక్కడ పాఠశాల విద్యార్థులకు ఓజోన్ పొర పరిరక్షణ, పర్యావరణంపై వక్తృత్వ, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఆ పోటీల్లో ప్రతిభ కనబరిచన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులతో కలసి పాఠశాల నుంచి పెదగదిలి కూడలి వరకు ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని దుర్గాభవాని మాట్లాడుతూ ఓజోన్ పొరను కాపాడుకోవాల్సిని బాధ్యత అందరిపై ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని తెలిపారు. ఓజోన్ పొరను మనం సంరక్షించుకొంటే ఆ పొర అతినీల లోహిత కిరణాలు నుంచి మనల్ని కాపాడుతుందన్నారు.

**ఐఐఏఎం ఆధ్వర్యంలో...**

**ఎంవీపీకాలనీ:** ఎంవీపీ కాలనీలోని ఇంటీగ్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఓజోన్ డే 2కే23ని ఘనంగా నిర్వహించారు. ఎంవీపీ కాలనీ ఏఎస్ రాజా సర్కిల్ నుంచి ఐఐఏఎం క్యాంపస్ వరకు జరిగిన ఈ ర్యాలీలో సంస్థ కార్యదర్శి సుంకరి రవీంద్రతో పాటు నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ వీసీ ఆచార్య బాలమోహన్‌దాస్ పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఐఐఏఎం క్యాంపస్‌ను చేరుకున్నారు. అనంతరం జరిగిన సదస్సులో ఆచార్య బాలమోహన్‌దాస్ మాట్లాడుతూ కాలుష్యాన్ని తగ్గించడం ద్వారానే ఓజోన్ పొరను రక్షించగలమన్నారు. ఈ విషయంలో అందరి భాగస్వామ్యం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు సంస్థ ఉద్యోగులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



ఓజోన్ పొర గురించి వివరిస్తున్న కృష్ణా కళాశాల ప్రిన్సిపాల్ విజయబాబు

**కృష్ణా కళాశాలలో ...**

**మద్దిలపాలెం:** డాక్టర్ వి.ఎస్.కృష్ణా ప్రభుత్వ డిగ్రీకళాశాలలో శనివారం ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ విజయబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తుపాను హెచ్చరిక కేంద్రం సంచాలకులు సునంద, కాలుష్య నియంత్రణ మండలి అసిస్టెంట్ ఇంజినీర్ శ్రీనివాసరావు అతిథులుగా పాల్గొన్నారు.

ఈసందర్భంగా ఓజోన్ పొర పరిరక్షణ వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం గ్రీన్ క్లయిమేట్ టీం స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జనపరెడ్డి రత్నం మాట్లాడుతూ ఓజోన్ పొర పరిరక్షణకు విస్తారంగా మొక్కలు పెంచాలని, దట్టమైన అడవులు అభివృద్ధి చేయాలన్నారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన క్విజ్, వక్తృత్వ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు.

17/09/2023 | Visakhapatnam(Visakhapatnam East) | Page : 11
Source : https://epaper.sakshi.com/

The Department of Botany has organized Ozone Day with collaboration of Chemistry and Haritha Krishna Eco-club on 16-09-2023. The Principal Dr. I Vijaya Babu garu, Botany In-Charge Dr. B. Chandramouli and faculty Dr. Swami Naidu, Dr. S. Padmavathi, Dr. V. Padmaja, Dr. AHD Pushpalatha and Dr. GRNS Sujatha were participated in the program and explained the importance of Ozone layer which protects the life on planet Earth. On this Occasion the all staff members of Botany and BZC, BTBC and Microbiology students also participated. Three Guest lectures were also arranged by the Dept. of Chemistry about the importance of Ozone protection on this day.